**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 13 మార్చి 2025 పేజీలు : 4 వెల : 2.00


## తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర

## క్రియాశీలక మైంది :సీఎం రేవంత్ రెడ్డి




**మన వార్త** తెలంగాణ రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర క్రియాశీలకమైందని, కానీ గత ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో చిత్తశుద్ధి చూపలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో మీ కృషి, పట్టుదల ఉందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మీ జీవితంలో పన్నెండేళ్ళు వృథా అయిందని మండి పడ్డారు. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 55,163 ఉద్యోగాలను భర్తీ చేశామని ఆయన వెల్లడించారు. బుధవారం జూనియర్ లెక్చరర్ పాలిటెక్నిక్ 1532 అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందచేసి ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి పునాదిగా మారిన నిరుద్యోగుల సమస్యకు మేం శాశ్వత పరిష్కారం చూపామన్న సంతృప్తి మాకుందన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని, దేశ ఆర్థిక భవిష్యత్తు విద్యాశాఖ తో ముడిపడి ఉందని, అలాంటి శాఖలో మీరు ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడం గొప్ప విషయం అన్నారు.ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న టీచర్ల బదిలీలు, పదోన్నతుల సమస్యను పరిష్కరించి విద్యాశాఖను ప్రక్షాళన చేశామన్నారు. విద్యా ప్రమాణాలు తగ్గిపోవడం ఆందోళన కలిగించే విషయమని, ఇది తెలంగాణ రాష్ట్రానికి అవమానకరం అన్నారు. అందుకే విద్య ప్రమాణాలు పెంచేందుకు మీరంతా ఒక భావోద్వేగంతో ఉద్యోగ బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దాలన్నారు. ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ఎక్కడ లోపం ఉందో ఒక్కసారి ఆలోచన చేయండి అన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు. అది వారి భవిష్యత్ కు పెట్టుబడి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో మూలాలను పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.కేసీఆర్ మాకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని, క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారు. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారు? తాను వాస్తవాలు చెబుతుంటే దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని విమర్శించారు.కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్ లా అబద్ధాలు మాట్లాడుతున్నారని, అబద్ధాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను.. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం అన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నా జీవితం అంతా బీఆర్ఎస్ పార్టీకి అంకితం

## కెసిఆర్ ని, బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదు



–ఎం.ఎల్.ఏ పాడి కౌశిక్ రెడ్డి..

**మన వార్త** హుజురాబాద్ ఎం.ఎల్.ఏ పాడి కౌశిక్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కొన్ని యూట్యూబ్ ఛానల్స్ తప్పుడు ప్రచారాలు చేస్తూ తాను పార్టీ మారుతున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నాయని దీనిని తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నా కుటుంబం కెసిఆర్ నా నాయకుడు అన్నారు. ఎప్పటికీ అదే పార్టీ, అదే నాయకుడి వెంట ఉంటా, బీఆర్ఎస్ కి నాకు వున్న అనుబంధాన్ని ఎవరూ తెంచలేరు," అని ధ్వజమెత్తారు.కొంతమంది నా ప్రజాదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీకి వున్న చేతగాని పరిస్థితిని కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి నీచమైన ప్రయత్నాలు చేస్తున్నారు అన్నారు . కానీ నా రాజకీయం, నా నమ్మకం, నా జీవితం అంతా బీఆర్ఎస్ పార్టీకి అంకితం,అధికారంలో వున్నా, లేకపోయినా నేను కెసిఆర్ తోనే ఉంటా అని స్పష్టం చేశారు.తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానల్స్ పై పరువు నష్టం దావా వేయబోతున్నట్లు, అలాగే చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటానని హెచ్చరించారు. బీఆర్ఎస్ కుటుంబ సభ్యులెవ్వరూ ఇలాంటి అబద్ధాలను నమ్మొద్దు అన్నారు.వీటిని ధీటుగా తిప్పికొట్టాలి,వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అని కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## రామలింగేశ్వరుడి టెంపుల్ దొంగలు దొరికిన్రు




**మన వార్త** కుత్బుల్లాపూర్ గాంధీనగర్?లోని శ్రీరామలింగేశ్వర, శ్రీఆంజనేస్వామి ఆలయాల్లో సోమవారం తెల్లవారుజామున జరిగిన చోరీ కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు.బాలానగర్?డీసీపీ సురేశ్?కుమార్ మంగళవారం ఉదయం వివరాలు వెల్లడించారు. ఓ దొంగ బయట ఉండగా, లోపలకు చెప్పులతో వెళ్లిన మరో దొంగ అక్కడి స్వామివారి ఆభరణాలను, ఇతర వస్తువులను చోరీ చేశాడు. పోలీసులు వెంటనే సీసీఎస్, ఎస్వోటీ , జీడిమెట్ల పోలీసుల ఆధ్వర్యంలో 10 టీమ్స్?ను ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టారు.లంగర్?హౌస్, టోలీచౌకికి చెందిన ఇద్దరు గంజాయి సేవించి ర్యాపిడో బుక్ చేసుకుని, గాంధీనగర్?లోని టెంపుల్ కు వచ్చి చోరీ చేశారని తేలింది. 12 గంటల్లో నిందితులని పట్టుకుని నాగపడిగ, అయ్యప్ప విగ్రహం, అభిషేక పాత్ర, హారతి పల్లెం, దీపాలు, కాపర్ గోబ్లెట్ స్వాధీనం చేసుకున్నారు. వాటిని బాలానగర్ డీసీపీ, ఏసీపీ, సీఐలు ఆలయంలో అప్పగించారు. తర్వాత అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఇద్దరిలో ఓ నిందితుడు గతంలో రౌడీ షీటర్ అని, అతడిపై అటెంప్ట్ టు మర్డర్ కేసు ఉంది అన్నారు.

## అమాయకుల భూములు కబ్జా చేస్తే

## ఊరుకోం సీపీ గౌస్ ఆలం




**మన వార్త** అమాయకుల భూములు కబ్జా చేస్తే ఊరుకోమని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ కొత్త సీపీ గౌస్ ఆలం వెల్లడించారు.గతంలో భూకబ్జాలు, ఆర్థిక నేరాలపై వచ్చిన ఫిర్యాదులపై ఎంక్వైరీ కొనసాగుతుందని స్పష్టం చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం 'వీ6 వెలుగు'తో మంగళవారం మాట్లాడారు.గత సీపీ అభిషేక్ మహంతి హయాంలో ఏర్పాటు చేసిన ఎకానమిక్స్ ఆఫెన్సెస్ వింగ్ కొనసాగింపుపై ఆయన మాట్లాడుతూ.. ఈ వింగ్ పనితీరు తొలుత పూర్తిగా రివ్యూ చేసి ఇప్పటి వరకు పరిష్కరించిన కేసుల గురించి తెలుసుకుని నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. గంజాయిని అరికట్టేందుకు నార్కోటిక్ వింగ్ ద్వారా నిఘా పెంచుతామని, కమిషనరేట్ పరిధిలోకి ఎక్కడా గంజాయి సరఫరా కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.ఇసుక, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. పోలీసుల అవినీతిపై ఆరోపణలను గుడ్డిగా నమ్మమని, విచారణ లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోబోమన్నారు. విచారణలో ఆరోపణలు రుజువైతే కచ్చితంగా శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## జగిత్యాలలో భారీ క్రిప్టో మోసం..!



**మన వార్త** జగిత్యాల జిల్లాలోక్రిప్టో కరెన్సీ మోసం వెలుగు చూసింది. మెటాఫండ్ అనే క్రిప్టో కంపెనీలో లాభాల ఆశ చూపి తమను మోసం చేశాడంటూ కొడిమ్యాల కు చెందిన బాధితులు మోసం కస్తూరి రాకేష్ అనే వ్యక్తిని నిలదీస్తున్నారు.రాకేష్ మాయమాటలు నమ్మి తాము ఏడు లక్షల పెట్టుబడి పెట్టడంతో పాటు మరికొందరితో 70 లక్షలు పెట్టుబడి పెట్టించినట్లు బాధితురాలు ఆందోళన వ్యక్తం చేస్తుంది. ఇన్వెస్ట్ చేసిన తర్వాత డబ్బులు రాకపోవడంతో 8 నెలలుగా రాకేష్ చుట్టూ తిరుగుతున్నట్లుగా బదితురాలు ఆరోపిస్తుంది. చేసేదేం లేక జగిత్యాలలోని రాకేష్ ఇంటి అడ్రస్ కనుక్కొని వెళ్లి డబ్బులు ఇవ్వాల్సిందిగా నిలదీసింది. అయితే సమయానికి రాకేష్ ఇంట్లో లేకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఏదైనా సమస్య ఉంటే కంప్లైంట్ ఇవ్వాల్సిందిగా బాధితులకు సూచించారు. బాధితులను పట్టణంలోని హోటల్ తీసుకువెళ్లిన రాకేష్.. కొంత సమయం ఇస్తే డబ్బులు తిరిగి ఇస్తానని హామీ ఇవ్వడంతో బాధితులు కంప్లైంట్ చేయకుండానే వెళ్లారు. డబ్బులు అడిగిన ప్రతిసారి తనకు జిల్లా స్థాయి పోలీస్ ఆఫీసర్లు తెలుసని మాయమాటలు చెబుతూ తప్పించుకుని తిరుగుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.

## అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్



**జహీరాబాద్, మార్చి 12 (మన వార్తా):** అసెంబ్లీ ముట్టడికి బయలు దేరిన బిఆర్ఎస్ నాయకులను జహీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల జెఏసి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఉదయం జహీరాబాద్ నుండి హైదరాబాద్ తరలి వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, తాజా మాజీ సర్పంచ్ విజయ్, చిన్నారెడ్డి లను పట్టణంలోని అతిథి హెూటల్ వద్ద జహీరాబాద్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ పదవి కాలం ముగిసి సంవత్సరం గడిచినా ప్రభుత్వం బిల్లులు చెల్లించక పోవడం దారుణమన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించినప్పటికీ, ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో ఉద్యమానికి సిద్ధమైనట్లు తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పంచాయతీలో నిధులు అందుబాటులో లేకపోయినప్పటికీ సర్పంచులు అప్పు చేసి అభివృద్ధి పనులు చేశారని, అలాంటి బిల్లులు చెల్లించకపోవడం విచారకరమని ఆవేద వ్యక్తం చేశారు. బిల్లులను వెంటనే చెల్లించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామ ప్రథమ పౌరులుగా ఉండి ప్రజలకు సేవలందించిన మాజీ సర్పంచ్ లు తమ బిల్లుల కోసం అడిగే ప్రయత్నం చేస్తే, అరెస్టు చేయడం తగదని పోలీసుల తీరును ఖండించారు.

## భూములు అమ్మబోమని చెప్పడంతో వెళ్లిపోయిన అధికారులు



**జహీరాబాద్, మార్చి 12 (మన వార్తా):** నిమ్జ్ భూ సేకరణలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో తమ సారవంతమైన భూములు ఇవ్వమని రైతులు తిరగబడే సరికి అధికారులు సభను వదిలేసి వెళ్లి పోయారు. జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం మామిడ్గి గ్రామంలో బుధవారం నిమ్జ్ అధికారులు రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అధికారులు రైతులతో మాట్లాడించారు. రైతులు మాట్లాడుతూ తమ భూములు సారవంతమైన భూములని, సంవత్సరానికి మూడు, నాలుగు పంటలు తీస్తామని, తమ జీవితాలు ఈ భూముల పైనే ఆధారపడి ఉన్నాయని, కావున తమ భూములను అమ్మే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బలవంతంగా భూములు తీసుకుంటామంటే ప్రాణాలకు తెగించి పోరాడుతామని హెచ్చరించారు. రైతుల అభిప్రాయ సేకరనకు గ్రామ సభ అని చెప్పి చేసి పోలీసు బందోబస్తు ఎందుకు ఏర్పాటు చేశారని రైతులు అధికారులను ప్రశ్నించారు. భూములు అమ్మబోమని రైతులు రాత పూర్వకంగా రాసిన దరఖాస్తులను తేరుకోకుండానే అధికారు తీసుకోకుండానే సభనుండి వెళ్లి పోయారు. జహీరాబాద్ డిఎస్పీ సమక్షంలో రూరల్ సిఐ, హద్నూర్, ఝురాసంఘం ఎస్ఐ లు ఎలాంటి అల్లర్లు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వేములవాడ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**వేములవాడ మార్చి 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** వేములవాడ లోని నందీశ్వర ఫంక్షన్ హాల్లో వైష్ణవి డిగ్రీ కళాశాల యొక్క 2011-2014 సంవత్సరాలకు చెందిన డిగ్రీ విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు తమకు చదువు చెప్పిన గురువులను శాలువా మెమెంటో లతో సత్కరించి గౌరవించుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. విద్యార్థులు మాట్లాడుతూ తమకు గురువులు చెప్పినటువంటి చదువులు మంచి చెడులు వాటి వల్లనే మేము ఇంతటి అభివృద్ధి స్థాయికి వచ్చాము అన్నారు. ముఖ్య అతిథి గా హాజరు ఐన కళాశాల కరస్పాండెంట్ అయాచితుల జితేందర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు సేవ చేయడమే లక్ష్యంగా తన తండ్రి ఆశయాలను సాధిస్తూ విద్యాసంస్థల నడుపుతూ పేద విద్యార్థులకు విద్యను అందించాలని ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. తమ సంస్థలో చదివినటువంటి విద్యార్థులు ఎందరో అత్యున్నత స్థాయికి వెళ్లి తాసిల్దార్లుగా ,కౌన్సిలర్లుగా ,అడ్వకేట్లుగా అభివృద్ధి పథంలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్లు ఓరగంటి విష్ణు, ఆరేపల్లి శ్రీనివాస్,ముదాం రాజు అధ్యాపకులు పద్మ,శారద, సీతారాములు, మధు,గంగరాజు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడ బిజెపి పట్టణ నూతన కార్యవర్గం నియామకం



**నియామక పత్రాలు అందించిన పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్**

**వేములవాడ మార్చి 12 ( మన వార్త ప్రతినిధి జయారపు శ్రీధర్ )** వేములవాడ బిజేపి పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి గా అక్కపల్లి వివేక్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కటుకం శ్రీనివాస్, అన్నం నరసయ్య, కోశాధికారిగా పోత్తూరి వెంకటేష్, కమిటీ సభ్యరాలుగా సామల శివాని మరియు మహిళా మోర్చా అధ్యక్షురాలిగా వెల్ది రాధిక,, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షునిగా గడ్డమీది శ్రీనివాస్, యువ మోర్చా పట్టణ అధ్యక్షునిగా కీసరి యశ్వంత్ ను నియమిస్తూ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ నియామక పత్రాలను అందజేయడం జరిగింది. వీరి పదవులు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలియజేశారు. ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలని కమిటీ సభ్యులను ఆదేశించడం జరిగింది. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయాలని తెలియజేశారు. పార్టీ క్రమశిక్షణలో అందరూ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని పిలుపునీయడం జరిగిందీ.

## వేములవాడ లో ఘనంగా డాక్టర్ కొండ దేవయ్య జన్మదిన వేడుకలు



**బీసీ సాధికారిత సంఘం, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు..**

**వేములవాడ మార్చి 12 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** జిల్లా బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో బీసీ సంఘం కార్యాలయంలో మరియు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కాపు సత్రంలో కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు మరియు రాష్ట్ర అధ్యక్షులు మున్నూరు కాపు సంఘం పుట్టిన రోజు సందర్భంగా బీసీ సాధికారిత సంఘం పక్షాన ,మున్నూరు కాపు సంఘం పక్షాన ఘనంగా బీసీ సాధికారిత సంఘం నేతలు,మున్నూరు కాపు సంఘం నేతలు పలువురు సన్మానించారు.సన్మాన కార్యక్రమం అనంతరం జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పోలాస నరేందర్ మాట్లాడుతూ కొండ దేవయ్య అన్ని బీసీ కులాల సమక్షంలో సన్మానం చేసుకోవడం చాల గొప్పతనమని,మున్నూరు కాపు కులస్థులకె కాకుండా ,బీసీ కుళాలందరికి సేవ చేయాలని, బీసీ కులాలు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చి ,నిస్వార్థంగా సేవ చేస్తుండడం చాల గర్వించదగినదని నరేందర్ అన్నారు.బీసీ సాధికారిత సంఘం సమావేశముకు హాజరైన జిల్లాకు చెందిన వివిధ బీసీ కుల సంఘాలకు చెందిన జిల్లా అధ్యక్షులను, ప్రధాన కార్యదర్శులను మరియు కతలాపూర్, బీమారం మండలాలకు నూతనంగా నియమించబడిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను, సిరిసిల్లా పట్టణ నూతన మేన్ కమిటీ,యువత, మహిళ కమిటీలను కొండ దేవయ్య, పోలాస నరేందర్లు నియామక పత్రాలు అందజేసి వారిని సన్మానించారు.అనంతరం కొండ దేవయ్య మాట్లాడుతూ, మున్నూరు కాపుల సమస్యలతో పాటుగా, బీసీ సాధికారిత సంఘం పక్షాన, బీసీల ఐక్యత కోసం, వారి సంక్షేమం కోసం, బీసీల రిజర్వేషన్ల కోసం,బీసీలకు రాజ్యాధికారం కోసం కృషి చేస్తానని, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర మంత్రి వర్గంలో, బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వము బీసీ కులగణన చేపట్టాలని అందుకు తీవ్రంగా కృషి చేస్తానని సన్మాన గ్రహీత కొండ దేవయ్య అన్నారు.సమావేశం అనంతరం కాపు సంఘ భవనము ఆవరణలో కొండ దేవయ్య మొక్కను నాటారు. కార్యక్రమంలో గాజుల బాలయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,బింగి మహేష్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,మాజీ కౌన్సిలర్స్ ఇప్పపుల అజయ్, కొండ కనుకయ్య, నామాల పోచెట్టి, సంఘ నేతలు కూరగాయల కొమురయ్య,గోపు బాలరాజు, సత్తినేని శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మున్నూరు కాపు,బీసీ సంఘం నేతలు తీగల శేఖర్ ప్రధాన కార్యదర్శి,గౌడ్,ఆంకారపు మహేష్ జిల్లా యువత అధ్యక్షులు,గుజ్జె శివరామ్ జిల్లా యువత ప్రధాన కార్యదర్శి,కందుకూరి రామా గౌడ్ కన్వీనర్ ప్రోగ్రామ్స్ కమీటీ,గుజ్జె తార జిల్లా మహిళ అధ్యక్షులు,,గాదె స్రవంతి, జిల్లా మహిళ అధ్యక్షులు జగిత్యాల,మెరుగు జల జిల్లా ప్రధాన కార్యదర్శి,కొత్వాల్ ప్రమీల కొత్వాల్ వాని ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు,ఇళ్ళందుల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి,ఉయ్యాల భూమయ్య, కుంభం రవి సాయి కృష్ణ, కైరి పర్శరాములు, జక్కని రవి, అన్నారపు వేణుగోపాల్, వల్లదంది సాయి కృష్ణ, బాలసాని రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

## మృతుల కుటుంబాలకు అండగా ఉండి మనోధైర్యం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**మార్చి 12 మనవార్త ప్రతినిధి**

**జంగిలి ఈదమ్మకు 10,000 ఈదులపల్లి సాయమ్మకు ఐదువేల ఆర్థిక సహాయం**

కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఇటీవల మండల కేంద్రంలో మృతి చెందిన జంగిలి ఈదమయ్య. ఈదులపల్లి సాయమ్మ. కుటుంబాలను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు వారి కుటుంబాలను పరామర్శించారు. జంగిలి ఈదమ్మ కుటుంబానికి 10000 వేల రూపాయలు ఆర్థిక సాయంచేశారు. అదేవిధంగా. ఈదులపల్లి సాయమ్మ కుటుంబానికి 5000. చొప్పున వారికుటుంబానికిఅందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతి పేదవాడికి అండగా ఉంటుందని ఈమధ్య మృతి చెందిన కుటుంబాలకు అధైర్య పడద్దని అన్ని విధాల అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. బి ఆర్ ఎస్ పార్టీ పరంగా అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్. మాజీ సర్పంచ్. ఎల్ ఎన్ రెడ్డి. మాజీ ఉపసర్పంచ్ నిరంజన్. చల్ల మధుసూదన్ రెడ్డి. వెల్దండ మండల బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు జంగిలి ఆనంద్. శేఖర్ ముదిరాజ్. ఈదులపల్లి జగన్. జోగు రవికుమార్ వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ నిరుపేద ముస్లిం చిన్నారుల ఉన్నత చదువులకు ఉప్పల వెంకటేష్ చేయూత



**మార్చి 12 మన (వార్త ప్రతినిధి)**

**మూడు సంవత్సరాలుగా తమ చిన్నారులకు ఉన్నత విద్య అందిస్తున్న ఉప్పల వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలిపిన తల్లి నూర్జహాన్...**

తలకొండపల్లి మండలంలో తండ్రి లేని చిన్నారుల చదువులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తలకొండపల్లి జడ్పిటిసి. మాజీ మిషన్ భగీరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చేయూత అందించారు. తలకొండపల్లి పరిధిలోని లింగారావుపల్లికి చెందిన నూర్జహాన్ బేగం అనే ముస్లిం మైనార్టీ నిరుపేద మహిళ భర్త చనిపోయి ఇద్దరు పిల్లల చదువులకు ఆర్థిక పరిస్థితులు లేనందున ఈ విషయం మండల కో ఆక్షన్ సభ్యుడు ఇమ్రాన్ దృష్టికి తీసుకెళ్లగా ఇమ్రాన్ సహాయంతో లింగరావు పల్లి గ్రామానికి చెందిన నూర్జహాన్ బేగం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి మాజీ జడ్పిటిసి. మాజీ మిషన్ భగీరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని కలవడం జరిగింది. తన ఆర్థిక పరిస్థితిని ఉప్పల వెంకటేష్ కి తెలియజేయడం తన ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆమె కోరింది. వెంటనే స్పందించిన ఆయన ఆమెకు ఆర్థిక సహాయం చేయడమే కాక ఆమె ఇద్దరు పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తానని జడ్చర్ల లోని న్యూ శ్రీ నారాయణ హై స్కూల్ లో ముస్కాన్. అబ్దుల్ రెహమాన్ ఇద్దరు పిల్లలను చేర్పించారు. ప్రస్తుతం ఒకరు నాలుగో తరగతి ఇంకొకరు ఐదోతరగతిచదువుతున్నారు. తల్లి నూర్జహాన్ మాట్లాడుతూ నిరుపేదలకు అండగా నిలిచే అన్న మిషన్ భగీరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అని తమ పిల్లలచదువులభవిష్యత్తు అందాకారంలో ఉండగా అండగా నిలిచి తమ పిల్లలను మూడు సంవత్సరాలుగా చదివిస్తున్నారని ఉప్పల వెంకటేష్ కి ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. అలాగే కోఆప్షన్ ఇమ్రాన్ కు కృతజ్ఞత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట్ రెడ్డి. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్. చెన్నారం సర్పంచ్ భాస్కర్ రెడ్డి. మార్కెట్ డైరెక్టర్ రమేష్. మాజీ వార్డ్ నెంబర్ వడ్డేమోని యాదయ్య ఎలమందరెడ్డి టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు యాదయ్య. బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.


## గ్రూప్ 2 యువకుడికి గౌడ సంఘ సభ్యులు సన్మానం



**ఇల్లంతకుంట మార్చి 12( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామానికి చెందిన గొట్టిపర్తి రాకేష్ గౌడ్ గ్రూప్ 2 ఫలితాలలో 24వ ర్యాంకు పొందిన నేపథ్యంలో మండల కేంద్రంలోని గౌడ సంఘం సభ్యులు ఆయనను బుధవారం రోజున గౌడ సంఘ కార్యాలయంలో శాలువాతో సన్మానించి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని గౌడ సంఘ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలోగౌడ సంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్,ఇల్లంతకుంట మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్,సంఘం కోశాధికారి ముంజ భాస్కర్,ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్,మాజీ అధ్యక్షులు బండారి సత్తయ్య,సభ్యులు కొయ్యడ లింగయ్య,ముంజ భూపతి,బండారి రాజు,సుధ గోని నాగేంద్ర,అంతటి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



**కూకట్పల్లి మార్చి 12 మనవార్త ప్రతినిధి**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయం లో హైదర్ నగర్ నుండి బాల్ రెడ్డి హనుమాన్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ నేతలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తర్వాత పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని... కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తర్వాత ఈ సంవత్సర కాలంలో జరుగుతున్న విధ్వంసాన్ని ప్రజలు గమనించారని మళ్లీ అభివృద్ధికే పట్టం కట్టాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కూకట్పల్లి నియోజకవర్గాన్ని మరియు శేరిలింగంపల్లి అభివృద్ధి కొరకు బిఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు.బిఆర్ఎస్ పార్టీలో చేరినవారు రాజేష్, నాగరాజు, నగేష్, రవీందర్ శ్రీనివాస్ రెడ్డి , దొరబాబు, రవళి , దుర్గ భవాని.

## అర్బీఐ డిజిటల్ పేమెంట్స్ అవగాహనా వారోత్సవాలు




**ఇల్లంతకుంట మార్చి12( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆర్బీఐ డిజిటల్ పేమెంట్స్ అవగాహనా వారోత్సవం'లో భాగంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఇల్లంతకుంట బ్రాంచ్ వారిచే విద్యార్థులకు బుధవారం రోజున అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ రమేష్ యాదవ్ మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపుల ద్వారా బ్యాంకింగ్ సౌకర్యాలను ప్రజలు చాలా సులభంగా,వేగంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు.డిజిటల్ చెల్లింపుల సమయం లో మోసపోకుండా ఉండడానికి సైబర్ సెక్యూరిటీ గురించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది,ఎస్ఎంబి లక్ష్మీనారాయణ రెడ్డి,స్కూల్ హెడ్ మాస్టర్ ప్రేమలత,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు



**ఇల్లంతకుంట మార్చి 12(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట :రామాయణాన్ని సంస్కృతం లో నుంచి తెలుగులోకి అనువాదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని మండల శాలివాహన సంఘం అధ్యక్షుడు మూడపల్లి అశోక్ అన్నారు.బుధవారం మొల్లమాంబ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రిలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల శాలివాహన సంఘం ఉపాధ్యక్షుడు మూడపల్లి వంశీ,జిల్లా నాయకులు చిమ్మనగొట్టు శేఖర్,హరీష్,అనిల్,చింటు,తదితరులు పాల్గొన్నారు.

## 108 బంగారు పుష్పాలతో అష్టదళ పాదపద్మార్చన



**ఆహా ఏమి ఈ భాగ్యము.. శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం..**
**నయనానందకరంగా చూసి తరించిన భక్తులు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో బుధవారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు. బుధవారం సందర్భంగా స్వామివారి పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో స్వామి వారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని చూసి ఆహా ఏమి ఈ భాగ్యము శ్రీనివాసుడి నిత్య కళ్యాణ మహోత్సవం చూసిన కనులు పండుగ చూడని కనులు దండగ అంటూ కొనియాడారు. స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివగా భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.బుధవారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.




## స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**మహిళలతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది..**
**మహిళలు అన్ని రంగాల్లో ముందుండి మహిళా సాధికారతకు తోడ్పడాలి..**
**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్.**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని ,మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండి మహిళా సాధికారతకు తోడ్పడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో స్త్రీ , శిశు సంక్షేమ , వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు విద్య , ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం , మహిళా సాధికారత , సాధించాలనీ , మహిళల హక్కులను కాపాడడం సామాజిక , సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని ,విద్య , ఉపాధి భద్రత వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని , ఆరోగ్య సంరక్షణ , ఆర్థిక స్వావలంబన , తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగ పడుతుందని , మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు. ఒక్కాపుడు మహిళలు కంటే ఇప్పుడు మహిళలు అన్ని రంగాలల్లో ముందు ఉంటున్నారన్నారు. మహిళా సంక్షేమం కోసం మహిళ స్త్రీ సంక్షేమ శాఖ ద్వారా అమలు అవుతున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగలన్నారు. మహిళా సంఘాల ద్వారా జిల్లాలోని మహిళలు ఆర్థికంగా ఎదగలన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేజ్ చిస్తీ మాట్లాడుతూ అమ్మను పూజించాలి , భార్యను గౌరవించాలి అన్ని విధాలుగా మహిళలను అన్ని రంగాల్లో ముందుకు పోవాలన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలనే ఉద్దేశం మన ముఖ్యమంత్రి ది అని అందుకు ప్రభుత్వం మహిళల కొరకు అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నందున వాటిని సద్విని యోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు , తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శన , మహిళ ఉత్తమ ఉ

## తైక్వాండో కుంపు కరాటే పోటీల పోస్టర్లను ఆవిష్కరించిన సిపిఐ పార్టీ భద్రాద్రి

## కొత్తగూడెం జిల్లా కార్యదర్శిసాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 12 (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఆంధ్ర ,తెలంగాణ రాష్ట్రాల లో తైక్వాండో కుంపు కరాటే పోటుల కరపత్రమును బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఆవిష్కరించారు. ఈనెల 16న కొత్తగూడెం ఉర్దాగర్ లో ఈ పోటీలో నిర్వహిస్తున్నామని తైక్వాండో రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆర్గనైజర్ ఈ .మొగిలి మాస్టర్ తెలిపారు. ఈ పోటీలకు తెలుగు రెండు రాష్ట్రాల్లో కనీసం 800 మంది పిల్లలు పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కల్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి




**మార్చ్ 12 మన వార్త ప్రతినిధి**
**తెలంగాణ విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళిలి**

నాణ్యమైన విద్యాబోధన ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంచి, ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు.బుధవారం వంగూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ప్రాథమిక, ఉన్నత ప్రభుత్వపాఠశాలలప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలను క్షేత్రస్థాయిలోఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి సలహాలు సూచనలను విద్యాశాఖ కమిషన్ సభ్యులు జోష్ణ శివారెడ్డి, విశ్వేశ్వర్ లతో కలిసి విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పెంచేందుకు ఏ విధమైన రూపకల్పన చేస్తే అందుకు బాగుంటుందని, ఉపాధ్యాయులఅభిప్రాయాలను కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి,సభ్యులుఅడిగితెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. అందుకు ఏ విధమైన మార్పులు చేస్తే ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది, అందుకు ముఖ్యంగా ఉపాధ్యాయుల పాత్ర ఎలా ఉండాలని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు పూర్తి విశ్వాసం నమ్మకం కల్పించేందుకు ఏ విధమైన మార్పులు అవసరమని, అందుకు ప్రభుత్వం నుంచి ఏ విధమైన సహాయం అవసరం అవుతుందనే అంశాలపై ఉపాధ్యాయులతో సుదీర్ఘంగా చర్చించారు.ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేసేందుకు ప్రభుత్వంకృతనిశ్చయంతోపనిచేసేందుకుసిద్ధంగాఉందనితెలిపారు.మండల పరిధిలోని ప్రాథమిక,ఉన్నతపాఠశాలలఉపాధ్యాయులు వివిధ అంశాలపైసలహాలనుఅందించారు.ఇంతకుముందు రంగపూర్ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు బోధన పద్ధతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, వంగూరు మండల విద్యాశాఖ అధికారి మురళి మనోహరచారి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ఉద్యోగ కల్పన శిక్షణ కార్యక్రమం



**గంభీరావుపేట మార్చి 12 మన వార్త ప్రతినిధి**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం జాయిన్ అయినప్పటినుండి చివరి సంవత్సరం వరకు తెలంగాణా అకాడమీ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ద్వారా విద్యార్థులకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మారుమూల ప్రాంతంలో ఉన్న కళాశాల అయినప్పటికీ పట్టణ ప్రాంత కళాశాలలకు దీటుగా విద్యార్థులకు ఉద్యోగానికి కావాల్సిన మెలకువలు రెస్యూమ్ ఎలా ప్రిపేర్ చేసుకోవాలి, కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ ను విద్యార్థులకు బోధిస్తున్నారు. విద్యార్థులకు ఈ శిక్షణ కార్యక్రమాలే కాకుండా ప్రతి సంవత్సరం నాలుగు నుంచి ఐదు వరకు జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ జాబ్ మేళాలో ముఖ్యంగా విప్రో, అమెజాన్ కాగ్నిజెంట్ అయినటువంటి కంపెనీలు మా కళాశాలకు విచ్చేసి ఇంటర్వ్యూ నిర్వహించి విద్యార్థులను సెలెక్ట్ చేసుకుంటున్నారు.పిన్సిపల్ ప్రొఫెసర్ వి.విజయలక్ష్మిమా కళాశాలలో టాస్క్ లో ఇచ్చేటువంటి ప్రోగ్రాం లో భాగంగా సీనియర్స్ రిసోర్స్ పర్సన్ను ఆహ్వానించి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాము. ప్రతి సంవత్సరం 20 నుంచి 25 రోజుల పాటు జరుగుతున్నాయని తెలిపారు. చివరి సంవత్సరం విద్యార్థులకు ముఖ్యంగా జాబ్ మేళాలో ప్రాధాన్యమిస్తున్న అని తెలిపారు. ప్రైడ్ మహేంద్ర వారిచే విద్యార్థులకు ఎఫెక్టివ్ స్పీకింగ్, గ్రూప్ డిస్కషన్, క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్స్ సాల్వింగ్, మనీ మేనేజ్మెంట్ వంటి నైపుణ్యాలను. 21వ శతాబ్దపు నైపుణ్యాల ద్వారా గోల్ సెట్టింగ్, డిసియన్ మేకింగ్, టైం మేనేజ్మెంట్ వంటి కార్యక్రమాలను, కంపెటిటివ్ ఎగ్జామ్లలో వచ్చే అపాటిట్యూడ్ రీసన్నింగ్ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాము.డాక్టర్ జె శ్రవణ్ కుమార్ టాస్క్ అండ్ కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ యొక్క ముఖ్య ఉద్దేశం మారుమూల ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులలో ఉద్యోగానికి సంబంధించినటువంటి అన్నీ రకాల శిక్షణ కార్యక్రమాలను నేర్పించి ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తున్నాం. విద్యార్థులు ఇంటర్వ్యూ కీ వెళ్లినటువంటి సమయంలో ఎలాంటి భయం లేకుండా వారిని సంసిద్ధులను చేస్తున్నాము. మా కళాశాలలో ముఖ్యంగా డిగ్రీ ఫైనల్ ఇయర్ లో ఉండగానే ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తున్నాం.

## రైతుల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 12( మనవార్త (ప్రతినిధి)**
సుజాతనగర్19 న పాల్వంచలోని జగన్నాధపురం లో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్లో రైతు సంఘం నాయకులు కార్యకర్తలు లతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర రైతాంగ సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు పూర్తిగా రుణమాఫీ కాలేదని సాగునీరు పంట రుణాలను అందించడం లో ప్రభుత్వాలు విఫలమయ్యారు అన్నారు . అనంతరం సుజాతనగర్ రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు .ఏఐకేఎస్ మండల సహాయ కార్యదర్శిగా కాట్రవుల రాములు ఉపాధ్యక్షులుగా కత్తి వెంకన్న ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కొర్ర లక్ష్మణ్ గడ్డం రామారావుగౌరవ సలహాదారులుతాళ్లూరి పాపారావు భాగం శాసన భూషణం కుమారి హనుమంతరావు కుల్సోత్ శంకర్ ఎన్నుకున్నారు మండల కౌలురైతు సంఘం అధ్యక్షులుగాకత్తి వెంకన్న భూక్య ప్రతాప్ సింగ్రైతు సంఘం మండల కౌన్సిల్ సభ్యులుగా 20 మంది ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు సిపిఐ నాయకులు భాగం శేషభూషణం బొడ్డు కేశవరావు వీర్ల దుర్గాప్రసాద్ ముక్కెర మురళి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సమస్యలుంటే పరిష్కారానికి కృషి చేయాలి



**అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలి.**
**మండల స్థాయి అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**వాజేడు మార్చి 12 మనవార్త** మండల కేంద్రంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగితే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, గ్రామాలలో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బుధవారం వాజేడు మండల కేంద్రంలో ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన అర్హులను గుర్తించి అందజేయడానికి చోరువ చూపాలని, మండల కేంద్రాలలోని ఎంపీడీవో,ఎంపీవో కీలక పాత్ర పోషించాలని అన్నారు. వేసవికాలంలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా స్థానికంగా ఉన్న నీటి వనరులను వినియోగించుకోవాలని, అవసరమైన పక్షంలో వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకొని మంచి నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను ఇప్పటికే సేకరించడం జరిగిందని, నష్టపోయిన రైతులకు ఆయా విత్తన కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు. నష్టపోయిన రైతుల వివరాలను మండల వ్యవసాయ కార్యాలయంలో రెవెన్యూ కార్యాలయంలో సూచిక బోర్లపై పేర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, నష్టపోయిన రైతు పేరు లేని పక్షంలో గురువారం లోగా పేరు నమోదు చేయించుకోవాలని అన్నారు. మండలంలో అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఆయా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లాస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్గఢ్ వలస కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు



**వాజేడు మార్చి 12 మనవార్త** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పేరూరు పరిధిలోని గ్రామాలలో డాక్టర్ రహిల్ ఆధ్వర్యంలో వ్యవసాయ పనులు చేసుకొనే ప్రజలకు,ఛత్తీస్గఢ్ నుంచి వలస వచ్చిన వారికి ఆరోగ్య శిబిరం నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. వేసవికాలం ప్రారంభమవుతుంది కనుక ఎండ తీవ్రత వలన వచ్చే వడదెబ్బ,వడగాలులు నుండి తమను తాము ఏ విధంగా రక్షించుకోవాలి,వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వడదెబ్బ వలన శరీరంలోని నీరు అంతా హరించుకపోయినప్పుడు మరల శరీరము లావణాలతో కూడిన నీటిని సమకూర్చుకోవాలంటే ఓఆర్ఎస్ అనే ప్యాకెట్ లోని ద్రావణంలో ఒక లీటర్ నీటిలో కలిపి 24 గంటల వ్యవధిలో తాగవలేనని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాహిల్,హె ఎచ్ఓ వేణుగోపాలకృష్ణ,ఆరోగ్య కార్యకర్తలు తిరుపతి,శ్రీను ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13వ వార్డ్ లో సీసీ రోడ్డుకు మోక్షం ఎప్పుడు



**మార్చి 12 మనవార్త ప్రతినిధి**
**రెండు పార్టీల మధ్య నలుగుతున్న వాసవి నగర్ కాలనీవాసులు**
కల్వకుర్తి పట్టణంలోని వాసవి నగర్ కాలనీలోని 13వ వార్డు లో సన ఆటో ఎలక్ట్రికల్ పాయింట్. ఫ్రెండ్స్ బైక్ పాయింట్ పక్కన ఉన్న గల్లీలో రోడ్డు సక్రమంగాలేదు. రెండు పార్టీలకు చెందిన నాయకులు తమ తమ రాజకీయ లబ్ధిల కోసం రోడ్డు వేయడం లేదని జెసిబిలతో రోడ్డు మొదలు పెడతామని మూడు నెలలు అవుతున్న మొదలు పెట్టడం లేదని పార్టీలను పక్కనపెట్టి తమ వాసవి నగర్ కాలనీకి రోడ్డు వేయాలని కాలనీవాసులు కోరారు. కల్వకుర్తిమున్సిపాలిటీ నుండి మున్సిపాలిటీ కార్మికులు చెత్త తీయడానికి వచ్చి ఫోన్లలో బాధకాని పెడుతున్నారని తమ వాసవి నగర్ కాలనీలోచెత్తాచెదారంఎక్కడపడితేఅక్కడేఉందని. మున్సిపాలిటీ వాళ్లు రావడం కానీ శుభ్రత చేయడం లేదని వాసవి కాలనీ వాసులు అంటున్నారు. ఈ విషయంలో కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ పట్టించుకోని తమ వాసవి నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు.

## భాధిత కుటుంబాలకు బెంద్రం పరామర్శ...



**ఇల్లంతకుంట మార్చి 12(మన వార్త ప్రతినిధిబొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల ఆకస్మాత్తుగామరణించిన కుటుంబాలను బుధవారం బి.టీ.ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి పరామర్శించారు. జవాహారిపెట గ్రామంలో పొత్తూరినర్సయ్య మరణించగావారి కుటుంబ సభ్యులకు 50కిలోల బియ్యం,పెద్దాలింగపూర్ గ్రామంలో ల్యాగాలరాజయ్య మృతి చెందాగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్దలింగపూర్ లో యువకుడు శీలంరజినీకాంత్ ప్రమాదవైశాత్తు బావిలో పడి మరణించగా వారి కుటుంబ సభ్యులనుపరామర్శించి 50 కిలోల బియ్యంఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలారాజు,దండవేణిరజనికాంత్,గజ్జలశ్రీనివాస్,సూరశ్రీకాంత్,పయ్యావులనవిన్,గొడిసెలరజినీకాంత్,గొల్లపెల్లిశ్రావణ్,పలుమారిరవి,కమ్మరిరవి సార్,శీలంరాజు,పొత్తూరిప్రశాంత్,పొత్తూరిసంతోష,వర్కోలుమల్లేశం,లింగంపల్లిఆనంద్,జంగపల్లినర్సయ్య,కేశవనేనిభూమెష్,జంగాపెల్లిమల్లయ్య,తదితరులు పాలుగోన్నారు.

## వడదెబ్బపై కూలీలకు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించాలి



**జిల్లాలో అన్నిచోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలి.**
**మండల అధికారులు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎన్...**

**ములుగు మార్చి 12( మనవార్త)** ప్రస్తుత వేసేవి కాలంలో పలు రకాల కూలీ పనులకు వెళ్తున్న కూలీలకు,ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు వడ దెబ్బ పై అవగాహన సదస్సులను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. జిల్లాలో అన్నిచోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి జిల్లా వైద్య, విద్య, వ్యవసాయ శాఖ, మండల ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎక్కడ ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేవనే ఆరోపణ రావద్దని,అవసరమైన పక్షంలో అదనపు ఓఆర్ఎస్ ప్యాకెట్లను తెప్పించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మండలాలలో వివిధ శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, వడదెబ్బకు గురైన వ్యక్తులకు సకాలంలో వైద్య సేవలు అందించడానికి వైద్యులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. డాక్రా గ్రూపు మహిళలచే వృద్ధులకు అవగాహన కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. బడి పిల్లలను ఎట్టి పరిస్థితిలో బయటికి పంపవద్దని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడిన పక్షంలో వెంటనే తన దృష్టికి తీసుకురావాలని,వేసవి కాలం ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కూలీలు వడదెబ్బకు గురైన పక్షంలో వెంటనే వారిని తరలించడానికి 108 సిబ్బంది అప్రమత్తంగా ఉండి దగ్గర్లోని ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. జిల్లాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల వివరాలను తనకు అందజేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కూలీలు ప్రతిరోజు 11 గంటల లోపే పనులను ముగించుకోవాలని, వృద్ధులు ఆరుబయట తిరగకుండా సూచనలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, జిల్లా పంచాయితి అధికారి దేవ్ రాజ్, డి ఈ ఓ పాణిని, డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ అప్పలనాయుడు, ఎలక్ట్రిసిటీ డి ఈ నాగేశ్వర రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరావు అదేశాలతో మొక్కజొన్న నష్టంపై పరిశీలన



**వెంకటాపురం మార్చి 12 మనవార్త**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారము తెలంగాణ విత్తన సర్టిఫికేషన్ ఏజెన్సీ కు సంబంధించినటువంటి జెడిఎ సీడ్స్ జి లక్ష్మణ్,డిడి హెడ్ క్వార్టర్స్ కే శంకరయ్య ఏడిఎస్సి బి సంతోష్, ఏడిఎస్సి పి వేమా, ఎస్ సి ఓ అపర్ణ, ఎస్ సి ఓ టి వేణుమాధవ్ ఈరోజు మొక్కజొన్న నష్టపోయినటువంటి రైతు సోదరుల క్షేత్ర పరిశీలన కోసము హైదరాబాద్ నుంచి రావటం జరిగింది. వారు కన్నాయిగూడెం,వెంకటాపురం,వాజేడు మండలాల్లో మొక్కజొన్న విత్తన ఉత్పత్తి చేస్తున్నటువంటి రైతుల క్షేత్ర పరిశీలన చేసి వ్యవసాయ శాఖ మంత్రికి నివేదిక సమర్పించడం జరుగుతుంది. వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశానుసారము కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి నష్టపోయినటువంటి రైతు సోదరులకు నష్టపరిహారం ఇప్పిచ్చుట కొరకు అదేవిధంగా బీటీ అనే ఆరోపణతో మొక్కజొన్న యొక్క లీఫ్ అనాలసిస్ గింజల పరిశీలనకి నమూనాలు సేకరించి హైదరాబాదులోని ల్యాబ్ కి పంపించడం జరుగుతుంది. తదుపరి వ్యవసాయ శాఖ మాత్తులు ఆదేశానుసారము చర్యలు తీసుకోబడతాయి.

## పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ని అకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**యాదాద్రి భువనగిరి, మార్చి12(మన వార్త జిల్లా ప్రతినిధి)** భువనగిరి ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ని అకస్మిక తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. ఈ సందర్భంగా కలెక్టర్ మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారని అడుగగా విద్యార్థినిలు ఆనందం వ్యక్తం చేశారు. వంట గదిని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వంట సామగ్రిని పరిశీలించారు. అదే విధంగా విద్యార్థులతో మమేకమై మాట్లాడి , వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి , చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో తమ లక్ష్యాలను సాధించాలని తెలిపారు. హాస్టల్ లో కొన్ని పోటీ పరీక్షల చదువుకోవడానికి విద్యార్థినిలకు సంబంధించిన పుస్తకాలు అందించారు. లైబ్రరీ నిర్వాహకులు గా చంద్రిక , నందిని , సోనీక నియమించిన విద్యార్థినిలుఇంగ్లీష్ టు తెలుగు డిక్షనరీ 100 మంది విద్యార్థినిలకు కలెక్టర్ స్వయంగా అందజేశారు. ప్రతిరోజూ 5 వర్డ్స్ చదివి గుర్తు ఉంచు కోవాలని మళ్లీ వారం తరువాత వస్తానని క్విజ్ పోటీ నిర్వహిస్తానని తెలిపారు. జిల్లాలో ఏ హాస్టల్ లో అయినా మెనూ పాటించక పోయినా, నాణ్యమైన శుచికరమైన భోజనాని పెట్టక పోయినా సంబంధిత అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గర్శకుర్తి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వానం




**-అందించిన వీరాభిమాని వికలాంగుడు ఓదెల నరేష్...**
**వేములవాడ మార్చి 12 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో జరిగే అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరిగే స్వయంభు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు బిజెపి సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావుని తప్పకుండా మా గ్రామంలో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కరీంనగర్ లోని తన నివాసం కి వెళ్లి కోరిన వికలాంగుడు ఓదెల నరేష్. సుగుణాకర్ రావు సానుకూలంగా స్పందించి శుక్రవారం సాయంత్రం అనగా 14-03-2025 సాయంత్రం బ్రహ్మోత్సవాలకు తప్పకుండా హాజరవుతానని వికలాంగుడు ఓదెల నరేష్ కు చెప్పారు మా గ్రామానికి బ్రహ్మోత్సవాలకు వస్తున్న సందర్భంగా మాకు చాలా సంతోషంగా ఉంది అని వికలాంగుడు ఓదెల నరేష్ తెలిపారు. మా గర్శకుర్తి గ్రామం తరపున వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలతో మీ ఫ్యామిలీ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నా వికలాంగుడు ఓదెల నరేష్.

## ఐపీఎస్ గౌస్ ఆలం ని మర్యాద పూర్వకంగా కలసిన నాయకులు



**కరీంనగర్, మర్చి12(మనవార్త )**
కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్ గా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా ఐపీఎస్ గౌస్ ఆలంని మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి, పూల మొక్క జ్ఞాపిక ఇచ్చి దేవునూరి శ్రీనివాస్, దీటి సుధాకర్ రావు, మరియు దాసారపు చందు లు కరీంనగర్ జిల్లా కు ఐపీఎస్ కి సుస్వాగతం పలికారు.

## కమాండెంట్ మృతి బాధాకరం



**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**వేములవాడ మార్చి 12 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
సిరిసిల్ల బెటాలియన్ కమాండెంట్ తోట గంగారాం మృతి పట్ల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు..పోలీసు శాఖకు అత్యున్నత సేవలందిస్తున్న గంగారాం మృతి చెందడం బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలన్నారు..వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు...